క్లుప్తంగా

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక


భిక్షపతి, అధ్యక్షుడు

తొర్రూరు: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టగా అధ్యక్షుడిగా కె.బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా డి.యాకూబ్, ఉపాధ్యక్షులుగా నరసింహ, స్వామి, లలిత, కోశాధికారిగా అజయ్, కార్యదర్శులుగా లక్ష్మణ్, రఫీ, రాజు, సబిత, పీడబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా రంజిత్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

లక్ష్మాతండాలో పరిశుభ్రత పనులు



సాక్షి ఎఫెక్ట్..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం లక్ష్మాతండా గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈనెల 20న 'లక్ష్మాతండాలో సమస్యల తిష్ట' సాక్షిలో శీర్షిక ప్రచురితమైన కథనానికి స్థానిక గ్రామ పాలకులు, అధికారులు స్పందించారు. రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీటిని తొలగించారు. బురదమమంగా ఉన్న రహదారుల్లో జీపీ ట్రాక్టర్ ద్వారా మొరం పోయించారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



తొర్రూరు రూరల్: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మండలంలోని వెలికట్ట గ్రామ శివారులోని అభ్యాస్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కేతిరెడ్డి నరేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుమలత మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జ్ శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకర్‌కు డాక్టరేట్



గూడూరు: మండలంలోని కొల్లాపురం శివారు రెడ్యాతండాకు చెందిన దివ్యాంగుడైన దేవసోత్ శంకర్‌కు కాకతీయ యూనివర్సిటీలోని ఇంగ్లిషు విభాగం పరిశోధకుడిగా డాక్టరేట్ ప్రకటించింది. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో 'అమితావ్ ఘోష్ సెలక్ట్‌ఫిక్షన్ ఏ స్టడీ ఇన్ హిస్టారికల్ పర్‌స్పెక్టివ్' అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మేఘనరావు పర్యవేక్షణలో దేవసోత్ శంకర్ తన పీహెచ్‌డీని పూర్తి చేసినట్లు, తాను సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి డాక్టరేట్ అందించినట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నర్సింహులపేట: మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం ప్రిన్సిపాల్ అనంద్‌బాబు ఓ ప్రకటనలో తెలిపాడు. 6వ తరగతి చదవడానికి 100సీట్లు, 7నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీ కోసం ఫిబ్రవరి 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 7న అర్హత పరీక్ష ఉంటుందని, విద్యార్థులు అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పురస్కారం అందజేత



మహబూబాబాద్: జిల్లా కేంద్రానికి చెందిన సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి , కీర్తన దంపతులు గిడుగు రామ్మూర్తి పంతులు పురస్కారం అందుకున్నారు. ఈనెల 22న ఆచార్య గిడుగు రామ్మూర్తి వర్ధంతి సందర్భంగా గిడుగు రామ్మూర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కవులకు, రచయితలకు అవార్డులను అందజేశారు.

సబ్జెక్ట్‌లో పట్టు సాధించాలి

నెల్లికుదురు: విద్యార్థులు సబ్జెక్ట్‌లో పట్టు సాధిస్తే భవిష్యత్‌లో అత్యున్నత స్థానాలకు చేరుకుంటారని హెచ్‌ఎం రాందాస్ అన్నారు. ఈనెల 22న జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టులో పాఠశాలకు చెందిన తెలుగు మీడియంలో కె.అనూష ద్వితీయ స్థానం, ఇంగ్లిష్ మీడియంలో కె.ఉదయ్ కుమార్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి, జబ్బార్, జయప్రకాష్, నర్సయ్య, స్రవంతి, అనితాదేవి, ఉమారాణి పాల్గొన్నారు.

ఆనకట్టకు మరమ్మతులు చేపట్టాలి

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


డోర్నకల్: ఆనకట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్


కురవి: కొత్తూరులో పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తీన్మార్ మల్లన్న, బెల్లయ్యనాయక్

డోర్నకల్: డోర్నకల్ సమీపంలోని మున్నేరు ఆనకట్టకు సంబంధించిన మాన్ ఓవర్‌ఫ్లో డ్యామ్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ఆదేశించారు. కొన్ని నెలల క్రితం మున్నేరు ఆనకట్ట మాన్ ఓవర్‌ఫ్లో డ్యామ్ వరదల్లో కొట్టుకుపోగా మంగళవారం ఆనకట్టను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డోర్నకల్ పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా సుందరీకరించేందుకు అంచనాలను సిద్ధం చేయాలని, చాప్లా తండా చెరువు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ భద్రు, ఏఈలు హర్షిక, రోహిణి, కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, తాళ్లూరి హనుమంతరావు, మాదా శ్రీనివాస్, లాలనాయక్, టీకాంనాయక్, మోహన్, పగడాల వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

ఎమ్మెల్యేను మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తేజావత్ లక్ష్మానాయక్, మల్లం అనిల్, వెంకటరెడ్డి, రాజారాం, మేదరమెట్ల సత్యనారాయణ, ఎల్లావుల మురళీ పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

కురవి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, పెరియార్, సాహుమహరాజ్, జ్యోతిబా, సావిత్రిబాయి పూలే మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం సీరోలు మండలంలోని కొత్తూరు(సీ) జెడ్పీ హైస్కూల్‌లో సామాజిక గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోత్ కిషన్‌నాయక్ కుమార్తె అర్చన జ్ఞాపకార్థం మహనీయుల పుస్తకాలు, ఎస్సెస్సీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను రాంచంద్రునాయక్, తీన్మార్ మల్లన్న, తేజావత్ బెల్లయ్యనాయక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య, సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, మలిశెట్టి వేణు, అడ్వకేట్ కొప్పుల రమేష్, పాల్గొన్నారు.

ఖజానా ఖాళీ చేసిన బీఆర్ఎస్..

బీఆర్ఎస్ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం బలపాల గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తలందరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓడిపోయి ఉన్న బీఆర్ఎస్ నాయకులు పంచాయతీలు పెట్టిస్తారని జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి, అంబటి వీరభద్రం, కేశవరావు, గొల్లపల్లి రజనీకాంత్ పాల్గొన్నారు. కల్లంలో ఉన్న మిర్చి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.

అర్హులకు పట్టాలు ఇవ్వాలి

మండలంలోని బలపాల శివారు లింగ్యాతండా జీపీలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు.

యువతే నన్ను గెలిపించారు..

మరిపెడ: యువతే తన గెలుపునకు కారణం అని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీలను ఆయన ఆవిష్కరించారు.

ఉత్తమసేవలతో ప్రజల హృదయాల్లో స్థానం

సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశం


సర్పంచులను సన్మానించిన ఎంపీపీ మౌనిక, అధికారులు, ఎంపీటీసీలు

మహబూబాబాద్ రూరల్: ప్రజాప్రతినిధులు తమ పదవీ కాలంలో ప్రజలకు చేసిన సేవల ఆధారంగా వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎంపీపీ భూక్య మౌనిక అన్నారు. మహబూబాబాద్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్య మౌనిక మాట్లాడుతూ.. సర్పంచులుగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం రావటం అదృష్టంగా భావించాలన్నారు. వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య మాట్లాడుతూ ఇళ్లులేని జర్నలిస్టులు, ఎంపీడీఓ సిబ్బంది, ఎంపీటీసీలకు ఇంటిస్థలాలు ఇవ్వాలని కోరారు. అనంతరం సర్పంచులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. క్యాక్రమంలో సర్పంచులు రెడ్యా, నరేష్, జెడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, జెడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మద, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ హరిప్రసాద్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశంలో వాగ్వాదం

సర్పంచులకు వీడ్కోలు సమావేశం సందర్భంగా జెడ్పీకో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, సర్పంచులు గుగులోత్ రవి, ఇస్లావత్ బాలాజీ, ఎంపీటీసీలు భూక్య రామచందర్, బానోత్ మంగీలాల్ మధ్య మంగళవారం వాగ్వాదం జరిగింది. సంక్షేమ పథకాల అమలు బీఆర్ఎస్ చేసినవేనని చెబుతుండగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు అడ్డు చెప్పారు. వైస్‌ఎంపీపీ ఎల్ది మల్లయ్య, సర్పంచ్ బోడ లక్ష్మణ్ కల్పించుకుని ఇరువురిని సముదాయించారు. దీంతో గొడవ, వాగ్వివాదం సద్దుమణిగింది.

సుభాష్ చంద్రబోస్ జీవితం స్ఫూర్తిదాయకం


మహబూబాబాద్: సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా


డోర్నకల్: సుభాష్‌వీధిలో సుభాస్‌చంద్రబోస్ జయంతి వేడుకలు..


దంతాలపల్లి: వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు


కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లో శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో..

స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటంతో మాతృ భూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. - సాక్షి నెట్‌వర్క్

'డబుల్' ఇళ్ల అవినీతిపై విచారణ చేపట్టాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేటలో అనర్హులకు కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్ల అవినీతిపై వెంటనే విచారణ చేపట్టాలని అదేగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గండి వీరభద్రం, దండె శివలింగయ్య, స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు, బీఎస్ఎఫ్ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ వడ్లకొండ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్లను అనర్హులకు కేటాయించారన్నారు. ఒక్కొక్క లబ్ధిదారుడి వద్ద రూ.80వేల నుంచి రూ.లక్ష వరకు సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా వసూలు చేశారని వారు ఆరోపించారు. గత ప్రభుత్వ శాసన సభ్యుడు సహకారంతోనే చేశారని దుయ్యబట్టారు. విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

తిరిగి ఉద్యోగం ఇప్పించాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న తనను అకారణంగా సంబంధం లేని విషయంలో ఉద్యోగంలో నుంచి తొలగించారని, వెంటనే తిరిగి ఉద్యోగం ఇప్పించాలని జూపాక శ్రీనివాస్ కోరాడు. జిల్లా కేంద్రంలోని మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 19న విద్యార్థులను ఉదయం గ్రౌండ్‌కు తీసుకెళ్లి వ్యాయామం, ఆటలు ఆడించి తిరిగి గురుకులానికి తీసుకువచ్చానన్నాడు. 30నిమిషాల తర్వాత కొంత మంది విద్యార్థులు కనిపించడం లేదని ప్రిన్సిపాల్, అధ్యాపకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థులను వెతకగా అనంతారంలో ఉన్నారని సమాచారం తెలిసిందన్నాడు. విద్యార్థులు బయటికి వెళ్లిన విషయంలో తనను ఉద్యోగం నుంచి తొలగించడం అన్యాయం అన్నాడు. వెంటనే తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతున్నాడు.

టీఎస్ పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఉపాధ్యాయులు

మహబూబాబాద్ రూరల్: టీఎస్ పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం డైరీని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సోమవారం రాత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ భూక్య ఉమా, జిల్లా అధ్యక్షుడు బద్రినారాయణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్లెం వెంకట్ రెడ్డి, భూక్య రామోజీనాయక్, రాష్ట్ర బాధ్యులు మురళీధర స్వామి, గుగులోత్ హల్యానాయక్ పాల్గొన్నారు.

ముగిసిన జైన మందిర్ వేడుకలు


అన్నదానం ప్రారంభిస్తున్న రాంచంద్రునాయక్

డోర్నకల్: జైనమందిర్ ప్రతిష్ఠాపన వేడుకల ముగింపును పురస్కరించుకుని స్థానిక మెయిన్ రోడ్డులో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే, డీఎస్పీ తీర్థాల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం సురేందర్‌రెడ్డి మందిరాన్ని సందర్శించాడు. ఈ కార్యక్రమంలో కాలా మహేందర్‌జైన్, కాలా సుమేర్‌చంద్‌జైన్, కిశోర్‌కుమార్‌జైన్, సుధీర్‌కుమార్‌పాట్ని, ప్రఫుల్‌కుమార్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డికి అభినందనలు


మహబూబాబాద్ రూరల్: నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ సలహాదారుడిగా నియామకమైన వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, దేవరం ప్రకాశ్ రెడ్డి, మిట్టకంటి రాంరెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి, చిట్టెం వెంకన్న, తదితరులు ఉన్నారు.

పెద్దవంగర: ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు.

20క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత


పట్టుకున్న బెల్లం వాహనం, నిందితులను చూపుతున్న ఎస్సై సతీష్

నర్సింహులపేట: మండలంలోని వంతడపల స్టేజీ వద్ద మంగళవారం సాయంత్రం 20క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజీల పటికను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. వరంగల్–ఖమ్మం హైవే వంతడపల స్టేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అశోక లేలాండ్ వాహనం ఆపి తనిఖీ చేయగా అందులో ఉనుక బస్తాలు కనిపించి, బెల్లం వాసన రావడంతో అనుమానంతో చెక్‌చేయగా ఉనుక బస్తాల కింద 40బస్తాలు నల్ల బెల్లం(20 క్వింటాళ్లు), 50కేజీల ఉందన్నారు. వాహనం చిత్తూరు నుంచి మరిపెడకు వెళ్తుందన్నారు. మరిపెడ మండలంలోని నేతావత్ తండాకు చెందిన నేతావత్ వెంకటేష్, నన్నూరుకు చెందిన చినపాక వెంకన్నగా గుర్తించడం జరిగిందన్నారు. చిత్తూరు నుంచి తెచ్చి తండాల్లో అమ్ముతున్నట్లు వారు తెలిపారు. వాహనంను, రూ.2లక్షల విలువ గల బెల్లంను సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త సమాచారం

మిర్చి కొనుగోళ్లపై చర్చలు వాయిదా

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లపై నిర్వహించాల్సిన చర్చలను, ఈనెల 27వ తేదీకి వాయిదా వేసినట్లు మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు మంగళవారం తెలిపారు.

శ్రీనివాసరెడ్డి మృతి తీరనిలోటు

బయ్యారం: టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అకస్మాత్తుగా మృతి చెందిన ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి అన్నారు. మంగళవారం బయ్యారంలో నిర్వహించిన శ్రీనివాసరెడ్డి సంతాప సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్, ఎన్డీ, మాస్‌లైన్ నాయకులు మనోహర్ రాజు, శ్రీనివాసులు, శ్రీశైలం, విష్ణువర్ధన్‌రెడ్డి, గోవర్ధన్, ఉప్పలయ్య, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వరిపొలాల పరిశీలన

దంతాలపల్లి: యాసంగి వరి పొలాలు నాటు వేయడం ఆలస్యం అయితే నారు కొనలను త్రుంచి నాటు వేయడం ద్వారా ఫలితం ఉంటుందని వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపెల్లి సందీప్ తెలిపాడు. పెద్దముప్పారం గ్రామ వ్యవసాయ క్లస్టర్‌లోని యాసంగిలో నాటు వేసిన, నాటుకు సిద్ధంగా ఉన్న పంటపొలాలను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించాడు. ఈ కార్యక్రమంలో రైతులు గంద్ర యాకుబ్‌రెడ్డి, వల్లపు వెంకన్న, వెంకటరెడ్డి, ఊడుగుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



గార్ల: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం గార్లలోని విశ్వశాంతి హైస్కూల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాలలో 2 రోజులపాటు విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, హెచ్‌ఎం బీరవెల్లి సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బయ్యారం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని కోటగడ్డ గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ రాజుకు మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నీల రమేష్, ప్రధాన, సహాయ కార్యదర్శులు బొమ్మెరాజు వెంకన్నచారి, కేస సందీప్, తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో షేర్ యువర్ ఫుడ్ కార్యక్రమంలో భాగంగా దత్త హ్యూమన్ సర్వీసెస్ వలంటీర్లు, దత్త భక్తుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయసుశీల, దత్తభక్తులు పిల్లి శ్రీనివాస్, ఉప్పుల వంశీ, విజయ్‌కుమార్, శ్రీను, విజయభాస్కర్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాస్తారోకో

బయ్యారం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రను అసోంలో అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు.

బహుమతులు అందజేత

గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో నిర్వహించిన షటిల్ డబుల్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ చేతుల మీదుగా షీల్డ్‌తో పాటు నగదును పంపిణీ చేశారు. ప్రథమ బహుమతి విజయ్‌కృష్ణ, సునీల్, ద్వితీయ బహుమతి విజయ్‌భార్గవ్, గణేష్, తృతీయ బహుమతి మధు, భరత్‌లు గెలుచుకున్నారు. కార్యక్రమంలో రామ్‌సింగ్, బాబూరావు యాదవ్, రాములు, సాగర్‌బాబు, చెన్నానాయక్, తదితరులు పాల్గొన్నారు.

బోనస్ డబ్బులు చెల్లించాలి

గూడూరు: ఫారెస్టు అధికారులు తునికాకు కూలీలకు చెల్లించాల్సిన బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో మంగళవారం మాట్లాడారు.

త్రివిక్రమ్ దిష్టిబొమ్మ దహనం

గార్ల: గుంటూరు కారం సినిమాలో విలన్‌లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం గార్లలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేష్‌కుమార్, పవన్, సతీష్, రామకృష్ణ, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని చేరుకోవాలి

నెల్లికుదురు: విద్యార్థులు నైపుణ్యాల ఆధారంగా డిగ్రీలో కోర్సులను ఎంచుకొని తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాంజేందర్, మల్లేశం, ఆఫీసర్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

చిన్నగూడూరు: వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలైన సంఘటన మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉగ్గంపల్లిలోని బొడ్రాయి బజార్‌కు చెందిన ఏనుగంటి వినయ్ అనే బాలుడిపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడు వాళ్ల తాతతో కలిసి పశువులను కట్టేసేందుకు వెళ్తున్న క్రమంలో వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేసి ఎడమ చేతిని తీవ్రంగా గాయపరిచాయి. దీంతో బాలుడు కేకలు వేయడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు వచ్చి కుక్కలను తరిమారు. గాయాలపాలైన బాలుడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

మార్కెట్ కమిటీని కొనసాగించాలి

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు మార్కెట్ కమిటీని యథావిధిగా రెండేళ్లపాటు రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని హైకోర్టును కోరినట్లు మార్కెట్ మాజీ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మరమ్మతుల పేరుతో డబ్బు వసూళ్లు

డోర్నకల్: గ్యాస్ స్టౌవ్, పైపుల మరమ్మతుల పేరుతో డబ్బు వసూలు చేస్తుండడంపై బంకట్‌సింగ్ తండా వాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం తెల్లవారుజామున రెండు గ్యాస్ ఏజెన్సీల పేరుతో కొంతమంది యువకులు బంకట్‌సంగ్‌తండాలో ఇంటింటికీ తిరుగుతూ గ్యాస్ పైపుల మరమ్మతుల పేరుతో రూ.240 వసూలు చేసి రశీదులు అందించారు. గ్యాస్ పైపు నాణ్యంగా లేదని మరో రూ.180 వసూలు చేస్తున్నారు. దీనిపై తండాకు చెందిన యువకులు వారిని నిలదీశారు. ప్రభుత్వ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మరమ్మతుల పేరుతో అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో డబ్బు తిరిగి ఇచ్చి వెళ్లిపోయారు.

స్వయంపాలన దినోత్సవం



కురవి: మండలంలోని రాజోలు జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు దామోదర్, బీకు, సురేష్, లింగమూర్తి, రవికుమార్, రాజేశ్వరి, వీరన్న, వీరభద్రం, ప్రభాకర్, శ్రీదేవి, అఫ్జల్ పాల్గొన్నారు.